www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 230 | శనివారం | 18- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## శత సహస్ర సూర్య నమస్కారాల పోస్టర్ ఆవిష్కరణ



3

## 255 మంది అధికారులకు నోటీసులు




తొలిఅడుగు,:, బెంగళూరు: ప్రభుత్వ అధికారుల పనితీరుపై జిల్లాలో 95 ఫిర్యాదులు నమోదు కాగా,

2

## శరవేగంగా బుల్లెట్ రైలు ప్రాజెక్టు పనులు

### విద్యుద్దీకరణ పనులు షురూ..!



తొలిఅడుగు,: న్యూఢిల్లీ : గుజరాత్‌లో దేశంలోనే తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. తాజాగా ముంబై–అహ్మదాబాద్ బుల్లెట్ రైలు కారిడార్ కోసం విద్యుదీకరణ పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా భూమి నుండి 14 మీటర్ల ఎత్తులో గుజరాత్‌లోని సూరత్–బిలిమోరా బుల్లెట్ రైలు స్టేషన్ల మధ్య వయాడక్ట్‌పై మొదటి రెండు స్టీల్ మాస్ట్‌లను ఏర్పాటు చేశారు. మొత్తంగా, కారిడార్‌లో 9.5 నుండి 14.5 మీటర్ల ఎత్తులో 20,000 కంటే ఎక్కువ మాస్ట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఓవర్ హెడ్ వైర్లు, ఎర్తింగ్

2

## కేరళ నర్స్‌కు 70 కోట్ల జాక్‌పాట్




తొలిఅడుగు , న్యూఢిల్లీ : యూఏఈలో కేరళ నర్స్ మను మోహనన్‌కు జాక్‌పాట్ తగిలింది. లాటరీలో ఆయన రూ.70 కోట్లు గెలుచుకున్నారు. లైవ్ టీవీ షోలో జరిగిన బిగ్ టికెట్ రాఫెల్ డ్రాలో హోస్ట్ ఆయనను పిలిచి, "మీరు 3 కోట్ల దిర్హామ్స్ విజేత" అని చెప్పారు. మోహనన్ షాక్‌కి గురై,

2

## బ్రిజేష్ ఆదేశాలు..

## ముమ్మాటికి కేసీఆర్ ప్రభుత్వ విజయమే

- మొదటి నుంచి సెక్షన్ 3 ప్రకారం నీళ్లు కేటాయించాలని పట్టుబట్టిన కేసీఆర్
- తాజాగా ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం
- దీన్ని కూడా కాంగ్రెస్ తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గు చేటు
- అసలు ఏపీ పునర్విభజన చట్టం, సెక్షన్ 89 తెచ్చిందే కేంద్రంలోని కాంగ్రెస్
- క్రిష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందే కాంగ్రెస్
- ఆ తప్పిదాన్ని సరిదిద్దేందుకు బీఆర్ఎస్ కు పట్టిన పదేండ్ల కాలం
- క్రిష్ణాలో న్యాయమైన వాటా దక్కేదాక బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుంది
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు





తొలిఅడుగు,: హైదరాబాద్ : కృష్ణా జలాల కేటాయింపు విషయంలో 1956 అంత రాష్ట్ర జలవివాదాల చట్టం సెక్షన్ 3 ప్రకారం వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఆదేశాల పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు హర్షం వ్యక్తం చేసారు.పదేళ్ల పాటు నిర్విరామంగా కేసీఆర్ గారు చేసిన పోరాటానికి వచ్చిన ఫలితమే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తాజా ఉత్తర్వులని పేర్కొన్నారు. ఇది కేసీఆర్ ప్రభుత్వం పట్టుబట్టి సాధించిన విజయం అన్నారు. కృష్ణా జలాల కేటాయింపులు రాష్ట్రాల వారీగా ఉండాలి తప్ప ప్రాజెక్టుల వారీగా ఉండకూడదని మొదటి నుంచి కేసీఆర్ చేసిన వాదనతో ఎట్టకేలకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఏకీభవించడం వల్ల నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. కేసీఆర్ కొట్లాడి సాధించిన విజయాన్ని సైతం తమ ఘనతగా చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీ భావదారిద్ర్యానికి నిదర్శనం అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఏపీ పునర్విభజన చట్టం, సెక్షన్ 89ని నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే తెచ్చిందన్నారు. క్రిష్ణా నీటి వాటా విషయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు తీరని అన్యాయం చేస్తే, దాన్ని సరిదిద్దడానికి పదేండ్ల కాలం పట్టిందన్నారు.

నీటి వాటాల్లో తెలంగాణ హక్కులు సాధించేందుకు ఆనాడు కేసీఆర్ గారు సీఎం హోదాలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు హాజరై తెలంగాణ పక్షాన వాదనలు వినిపించారని, దీంతో తెలంగాణకు న్యాయం దక్కే అవకాశాలు మెరుగు పడ్డాయని గుర్తు చేసారు.

తెలంగాణ ఏర్పాటు అయిన నెల రోజులకే సీఎం కేసీఆర్ ఆదేశాలతో, ఆనాటి సాగునీటి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నదీ జలాల వివాదాల చట్టం 1956, సెక్షన్ 3 ప్రకారం కృష్ణా జలాల పంపిణీ కోసం ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలంటూ 14.7.2014 నాడే లేఖ రాసినట్లు

2

## ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలుశిక్ష



తొలిఅడుగు,: ఇస్లామాబాద్: అల్ ఖాదిర్ ట్రస్టు భూమి అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్,

2

## శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్



తొలిఅడుగు,: , శ్రీహరికోట : దేశ అంతరిక్ష వ్యవస్థలో మౌలిక సదుపాయాలకు కేంద్రం పెద్ద పీట వేస్తుంది. దీనిలో భాగంగా తాజాగా మరో కీలక నిర్ణయానికి కేంద్ర కేబినెట్ అమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్నటువంటి ఇస్రోకి చెందిన సతీష్

2

## రేపు గ్రూప్–2 ప్రాథమిక కీ విడుదల : టీజీపీఎస్సీ




తొలిఅడుగు,: , హైదరాబాద్ : గ్రూప్–2 రిక్రూట్‌మెంట్ విషయంలో టీజీపీఎస్సీ కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ నెల 18వ తేదీన గ్రూప్–2 రాత పరీక్షల ప్రాథమిక కీని విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు ప్రకటించారు. ఈ నెల 18 నుంచి 22 వరకు అభ్యర్థుల లాగిన్‌లో ప్రాథమిక కీ అందుబాటులో ఉంటుందన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే అభ్యంతరాలను తెలపాలని సూచించారు. ప్రాథమిక కీ రేపట్నుంచి 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని అధికారులు తెలిపారు. ఇక అభ్యంతరాలను కేవలం ఆంగ్ల భాషలోనే తెలపాలని అధికారులు సూచించారు. అభ్యర్థులు

2

## ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



తొలిఅడుగు,:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి , రెండో విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారంనాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి ఆయన సమీక్షించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి, నివాస స్థలం లేని వారి ప్రకారం రెండు జాబితాలను

2

## బార్‌లో అసభ్యకర ప్రవర్తన 40 మందిపై కేసు నమోదు



తొలిఅడుగు,: డెస్క్ : మహారాష్ట్రలోని థానే జిల్లాలోని ఓ బార్‌లో అసభ్యకర ప్రవర్తన కింద 40 మందిపై కేసు నమోదు చేశారు. దీం ట్లో 8 మంది మహిళా సర్వర్లు, మరికొ ంత మంది కస్టర్లు కూడా ఉన్నారు. బార్‌లో ఆ

2

# 255 మంది అధికారులకు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

వాటిని ఈ నెల 18వ తేదీన ఉప లోకాయుక్త అధికారి జస్టిస్ బి.వీరప్ప విచారించనున్నారు. వివిధ శాఖలకు చెందిన 255 మందిపై అధికారులు 95మంది లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. వీరందరికి జిల్లా లోకాయుక్త ఎస్పీ ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఈ నెల 18వ తేదీన జరగనున్న ఉప లోకాయుక్త విచారణలో నోటీసులు అందుకున్న అధికారులు, ఆయా శాఖల ప్రధాన అధికారులు విచారణకు హాజరు కావాల్సి ఉందని నోటీసులో సూచించారు. అన్ని కేసులు విచారణ జరపనున్న ఉప లోకాయుక్త అధికారి అదేరోజు ఆదేశాలు జారీ పిర్యాదులు పరిష్కరించనున్నట్లు సమాచారం. చాలా వరకు కేసులు ఇప్పటికే విచారణ జరిగాయి. ఇంకా కొన్నికేసులు విచారణ చేయాల్సి ఉంది. ఉప లోకాయుక్త అధికారి బళ్ళారి పర్యటన నేపథ్యంలో జిల్లా పాలనామండలికి చురుకు ముట్టినట్లు అయింది. లోకాయుక్త అధికారులు ఏ ప్రభుత్వ కార్యాలయానికి ఎపుడు వస్తారోనని అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. దీంతో రాత్రిపగలు తేడాలేకుండా ఆఫీసుల్లో పైళ్ళు సర్దేపనిలో నిమగ్నమయ్యారు. జిల్లాధికారి ఆధ్వర్యంలో ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి కార్యాలయాల్లో ఎలాంటి దోషాలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో క్రింది స్థాయి ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయం ముఖ్యస్తులు విశ్రాంతి లేకుండా పనులు చేయిస్తున్నారు. గురువారం ఉపలోకాయుక్త అధికారి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తెల్లవారు జామున బళ్ళారి ఏపీఎంసీ, జిల్లా ఆసుపత్రి, తాసీల్దారు కార్యాలయం, బళ్ళారి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాల(బిమ్స్)లో రోగులకు అందుతున్న వైద్యసేవలు గురించి పర్యవేక్షించడం గమనార్హం. జిల్లాస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అవినీతికి సంబంధించి 30 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు, ఇందులో 15ఏళ్ళ క్రితం నమోదైన కేసులు ఉన్నట్లు తెలిసింది. కొన్నికేసులకు సంబంధించి చార్జ్‌షీట్ వేసేందుకు సంబంధిత అధికారుల నుండి అనుమతి కోరినట్లు తెలిసింది. కొన్ని అభ్యర్థులు తిరస్కరించగా, కొన్ని అభ్యర్థులు మంజూరు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ఒక ప్రశ్నకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో ఈ వాస్తవాలు వెలుగుచూశాయి కేసుల స్వరూపం భిన్నంగా ఉండడంతో 18న విచారణ జరగనుందని అధికారుల సమాచారం.

# శరవేగంగా బుల్లెట్ రైలు ప్రాజెక్టు పనులు

మొదటిపేజీ తరువాయి

సిస్టమ్‌లు, ఫిట్టింగ్‌లు సంబంధిత ఉపకరణాలతో సహా ఓవర్‌హెడ్ ఎక్విప్‌మెంట్ వ్యవస్థకు అనుసంధానిస్తారు. ఇది బుల్లెట్ రైళ్లను నడపడానికి అనువైన కారిడార్ కోసం పూర్తి 2ఐ25 ఓవర్ హెడ్ ట్రాక్షన్ సిస్టమ్‌ను నిర్మిస్తున్నారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన విధానాన్ని ప్రోత్సహిస్తూ, ఈ మాస్ట్‌లు జపనీస్ స్టాండర్డ్ డిజైన్, స్పెసిఫికేషన్‌ల ప్రకారం భారతదేశంలో తయారు చేయడం జరిగింది. హై-స్పీడ్ రైళ్లకు ఓవర్‌హెడ్ ట్రాక్షన్‌కు కలుపుతారు. జనవరి 13 న, గుజరాత్‌లోని ఖేడా జిల్లాలోని నాడియాడ్ సమీపంలోని దభన్ గ్రామంలో ఓవర్‌హెడ్ ట్రాక్షన్ సిస్టమ్‌లకు కనెక్ట్ చేశారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో భాగమైన జాతీయ రహదారి-48పై మీటర్ పొడవు గల ప్రీ-స్ట్రెస్డ్ కాంక్రీట్ వంతెన పూర్తయింది. కాగా బుల్లెట్ రైలు ట్రయల్ సూరత్-బిలిమోరా మధ్య జరగనుంది. కారిడార్ విద్యుదీకరణ పనుల ప్రారంభం ద్వారా ఇది శుభసూచికగా కనిపిస్తుంది. నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లో విద్యుదీకరణ పనుల ప్రారంభం గురించి సమాచారాన్ని పంచుకుంది. గుజరాత్‌లో బుల్లెట్ రైలు ట్రయల్స్ 2026లో ప్రారంభం కానున్నాయి. ముంబై నుంచి అహ్మదాబాద్ వరకు బుల్లెట్ రైలు కారిడార్ మొత్తం పొడవు 508 కిలోమీటర్లు. ఈ మార్గంలో మొత్తం 12 స్టేషన్లు ఉన్నాయి. వీటిలో ఎనిమిది గుజరాత్‌లో, నాలుగు మహారాష్ట్రలో ఉన్నాయి. గుజరాత్‌లో సబర్మతి, అహ్మదాబాద్, ఆనంద్, వడోదర, సూరత్, బిలిమోరాలో స్టేషన్లు ఉన్నాయి. సూరత్ - బిలిమోరా మధ్య కారిడార్ పొడవు 50 కిలోమీటర్లు. ఈ భాగంలో పనులు అత్యంత అధునాతన దశలో ఉన్నాయి. బుల్లెట్ రైలు ట్రయల్ రన్ ఈ విభాగంలో జరగాలని భావిస్తున్నారు.

# రేపు గ్రూప్-2 ప్రాథమిక కీ విడుదల : టీజీపీఎస్సీ

మొదటిపేజీ తరువాయి

చెప్పదలచుకున్న అభ్యంతరాలకు తప్పనిసరిగా.. ఆ అంశం ఏ పుస్తకంలోనిది..? ఆథర్ ఎవరు..? ఎడిషన్, పేజీ నంబర్, పబ్లిషర్స్ పేరు లేదా వెబ్‌సైట్ యూఆర్ఎల్‌ను మెన్షన్

# ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాలలో ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చనే అంశాలను పరిశీలించాలని సీఎస్ శాంతికుమారికి ఈ సందర్భంగా మంత్రి సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని ఇందుకోసం వీఆర్వో, వీఆర్ఏ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలని, ఈ పరీక్షకు సంబంధించిన విధివిధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక

# బ్రిజేష్ ఆదేశాలు.. ముమ్మాటికి కేసీఆర్ ప్రభుత్వ విజయమే

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. అయితే కేంద్రం ×ూ=ఔణ చట్టానికి బదులుగా రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం విచారణకు ఆదేశించింది. ఈ విచారణ వలన తెలంగాణకు న్యాయమైన వాటా లభించే అవకాశం లేదని సీఎం కేసీఆర్ భావించారు. అందుకే ఆయన నిరంతరాయంగా ×ూ=ఔణ-ూష్ 1956, సెక్షన్ 3 ప్రకారం పున: పంపిణీకి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేస్తూ వచ్చారు. క్రిష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా కోసం 2015లోనే నాటి కేసీఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లిందన్నారు.

అక్టోబర్ 2020 లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనూ ఇదే అంశంపై తీవ్రంగా పట్టుబట్టినట్లు గుర్తు చేసారు.

కేసీఆర్ ఒత్తిడికి తలొగ్గిన కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం వేసిన కేసును విరమించుకునే షరతుపై ట్రిబ్యునల్ కి రిఫర్ చేయడానికి అంగీకరించిందన్నారు.అయితే కేసు విరమించుకున్న తక్షణమే ట్రిబ్యునల్ వేసేందుకు హామీ ఇవ్వాలని కెసిఆర్ పట్టు బడితే, మేము న్యాయ మంత్రిత్వ శాఖ సలహా తీసుకున్న తర్వాతనే ఒక నిర్ణయం ప్రకటిస్తామని నాడు కేంద్ర మంత్రి అన్నారని తెలిపారు. కేంద్ర మంత్రి షెఖావత్ ను మరొక సారి డిల్లీలో కలిసిన తర్వాత ఆయన హామీ మేరకు నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ కేసును విత్ డ్రా చేయాలంటూ అధికారులను ఆదేశించారని తెలిపారు.

కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం 2021 జూన్ లో విత్ డ్రా పిటిషన్ వేసింది. సుప్రీం కోర్టు అక్టోబర్ 2021 లో పిటిషన్ అనుమతించిందన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అక్టోబర్ 2023వ తేదీనే సెక్షన్ 3 కింద నీటి విభజన కోసం ట్రిబ్యునల్ కు కేంద్ర ప్రభుత్వం టర్మ్స్ ఆఫ్ రెఫెరెన్స్ (%ూ=%) ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసారు. ఎన్నో వేదికల ద్వారా బీఆర్ఎస్ చేసిన పోరాట ఫలితమే తాజాగా సెక్షన్ 3 ప్రకారం వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఆదేశాలన్నారు. ఒకవైపు సెక్షన్ 3 ప్రకారం నీటి వాటా జరగాలని శాశ్వత పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే, మరోవైపు తాత్కాలికంగా నీటి వాటాను 50శాతం పెంచాలని పోరాటం కొనసాగించామన్నారు. ఇందులో భాగంగానే ట్రిబ్యునల్ ముందు 575 టిఎంసి ల నీటి వాటా డిమాండ్ పెట్టినట్లు గుర్తు చేసారు. %ఖ=వీదీ% సమావేశాల్లో, కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖల్లో ట్రిబ్యునల్ తీర్పు వచ్చేదాకా తెలంగాణకు కృష్ణా జలాల్లో 50శాతం వాటా ఇవ్వాలని నిరంతరాయంగా తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తూనే వచ్చిందన్నారు. ఇప్పటికే 10 ఏండ్ల విలువైన కాలం హరించుకుపోయింది. %జీబర్‌ఱషెవ నవశ్రీఖఎవస ఱం యబర్‌ఱషెవ నవఅఱవస% అనేది అందరికీ తెలిసిన న్యాయ సూత్రం. తెలంగాణ దశాబ్దాలుగా కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను కోల్పోయింది. కనుక సెక్షన్ 3 కింద విచారణ త్వరితగతిలో పూర్తి చేసి న్యాయమైన వాటా వచ్చే విధంగా చేయాలని ట్రిబ్యునల్ ను బీఆర్ఎస్ పక్షాన కోరుతున్నాం. సెక్షన్ 3 ప్రకారం కృష్ణా నదీజలాల కేటాయింపుల పై ఈ ఏడాది ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ప్రకటించిన నేపథ్యంలో పటిష్టమైన వాదనలు వినిపించేలా నిష్ణాతులైన న్యాయవాదులను ఎంపిక చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీ ఆర్ ఎస్ పార్టీ తరపున సూచించారు. సెక్షన్ 3 ప్రకారం వాదనలు వినేందుకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు పాక్షిక విజయమే అని, తెలంగాణ కు కృష్ణా నదీ జలాల్లో న్యాయమైన వాటా దక్కితేనే అంతిమ విజయం సాధించినట్లవుతుందన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత

# కేరళ నర్స్‌కు 70 కోట్ల జాక్‌పాట్

మొదటిపేజీ తరువాయి

నిజమేనా? అని మూడుసార్లు టికెట్ నంబరును చెప్పించుకున్నారు. 'రెండు టికెట్లు కొంటే ఒకటి ఉచితం' స్కీమ్‌లో ఆయన ఈ టికెట్‌ను గత నెలలో కొన్నారు. మోహనన్ మాట్లాడుతూ, తాను, తన స్నేహితులు ఐదేళ్ల నుంచి లాటరీలో బహుమతి కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. తాను ఏడేళ్ల నుంచి బహ్రెయిన్‌లో నర్స్‌గా పని చేస్తున్నానని తెలిపారు.

# ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలుశిక్ష

మొదటిపేజీ తరువాయి

ఆయన భార్య బుష్రా బీబీలు దోషులుగా తేలారు. ఆ ఇద్దరికీ కోర్టు జైలుశిక్ష విధించింది. ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్లు, బుష్రా బీబీకి ఏడేళ్ల జైలుశిక్ష ఖరారైంది. అల్ ఖాదిర్ ట్రస్టులో సుమారు 190 మిలియన్ పౌండ్ల అవినీతి చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అడియాలా జైలులో ఏర్పాటు చేసిన కోర్టురూంలో.. జడ్జి నాసిర్ జావెద్ రాణా తీర్పును వెలువరించారు. ఇమ్రాన్, బుష్రాలపై ఫైన్ కూడా వేసింది కోర్టు. ఇమ్రాన్‌కు పది లక్షలు, బుష్రాకు అయిదు లక్షల జరిమానా విధించారు. ఒకవేళ ఆ జరిమానా కట్టకుంటే, మరో ఆర్నెళ్ల పాటు అదనంగా జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుంది. 2024, ఫిబ్రవరి 27వ తేదీన ఈ కేసును ఫైల్ చేశారు. యూకే నుంచి వచ్చిన రూ.50 బిలియన్లను చట్ట పరం చేసినందుకు ఇమ్రాన్‌తో పాటు బుష్రా.. ఖరీదైన భూములను బహరియా టౌన్ లిమిటెడ్ సంస్థ నుంచి లంచంగా తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ కేసులో గత ఏడాది డిసెంబర్ 23వ తేదీన ఇస్లామాబాద్ అకౌంటబులిటీ కోర్టు తీర్పు ఇవ్వాల్సి ఉంది. కానీ పలు మార్లు ఆ తీర్పు వాయిదా పడింది. 2023లో ఇమ్రాన్‌పై అనేక లీగల్ కేసులు ఫైల్ చేశారు. అవన్నీ రాజకీయ కక్షతో నమోదు చేసినట్లు ఇమ్రాన్ ఆరోపించారు. తోషాకానా, ఇద్దత్ కేసుల్లో ఇమ్రాన్ గత ఏడాది నిర్దోషిగా తేలాడు. కానీ కొత్తగా ఆయనపై

# శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్

మొదటిపేజీ తరువాయి

ధావన్ స్పేస్ సెంటర్‌లో మూడో లాంఛ్ ప్యాడ్‌ను నిర్మించే ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశంలో భారత స్పేస్ రీసెర్చ్ డెవలప్మెంట్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. శ్రీహరి కోటలో మూడో లాంచ్ ప్యాడ్‌ని 48 నెలల (నాలుగేళ్లు) వ్యవధిలో నిర్మించడానికి మొత్తం రూ.3984 కోట్ల బడ్జెట్ వెచ్చించిందన్నారు. ఈ మేరకు గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో సభ తీర్మానించినట్లు వెల్లడించారు శ్రీహరికోటలోని ఇస్రోలో అంతరిక్ష నౌకల లాంచ్‌కి అన్నివిధాలుగా సరిపోయే విధంగా మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఇస్రో ప్రయోగ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, నెక్స్ట్ జెనెరేషన్ లాంచ్ వెహికల్స్ కి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం శ్రీహరికోటలో రెండు లాంచ్ ప్యాడ్లు అందుబాటులో ఉన్నాయి. వీటికి బ్యాకప్‌గా 3వ లాంచ్ ప్యాడ్‌ని ఉపయోగించనున్నారు. న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్(ఎన్‌జీఎల్‌వీ) ప్రోగ్రామ్ సహా ఇస్రో భవిష్యత్తు మిషన్‌లకు మూడో ప్యాడ్ ఎంతో సహాయకారి కానుంది. 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం (బీఏఎస్)ను నెలకొల్పడం, 2040 నాటికి చంద్రుడిపైకి మానవ సహిత యాత్ర చేపట్టాలనే బృహత్ లక్ష్యాలు ప్రస్తుతం ఇస్రో ముందున్నాయి. అందుకే వచ్చే 25, 30 ఏళ్ల అవసరాలను తీర్చేలా

# బార్‌లో అసభ్యకర ప్రవర్తన 40 మందిపై కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి

వ్యక్తులు అభ్యంతరకరంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కళ్యాణ్-షిల్ రోడ్డు మార్గంలో ఉన్న బార్‌లో అర్ధరాత్రి అధికారులు తనిఖీ నిర్వహించారు. ఆ సమయంలో బార్‌లో అసభ్యకర సంఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు తెలిపారు. జనవరి 14వ తేదీ రాత్రి ఈ ఘటన జరిగింది. డోంబివాలిలోని మన్‌పాడా పోలీసులు.. బార్‌తో లింకున్న 23 మంది పురుషులపై కేసు బుక్ చేశారు. 8 మంది మహిళా సర్వర్లు, 8 మంది కస్టమర్లపై కూడా ఆ కేసు నమోదు చేశారు. కేసుతో లింకున్న ఎవర్నీ అరెస్టు చేయలేదు.

# శత సహస్ర సూర్య నమస్కారాల పోస్టర్ ఆవిష్కరణ

**– వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి యోగ ప్రదర్శన**



తొలి అడుగు, సిద్దిపేట, జనవరి 17 : శత సహస్ర సూర్య నమస్కారాల యోగ ప్రదర్శన, రాష్ట్రస్థాయి సూర్య నమస్కారాల పోటీల పోస్టర్ ను సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి గారు గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. సిద్దిపేట బాలికల ఉన్నత పాఠశాల మినీ స్టేడియంలో ఫిబ్రవరి 9న ఉదయం 6 గంటలకు వెయ్యి మంది యోగసాదాకులచే లక్ష సూర్య నమస్కారాల ప్రదర్శన ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఈ ప్రదర్శనను ప్రత్యక్షంగా వీక్షించి రికార్డులోకి ఈ ప్రదర్శనను నమోదు చేస్తారని చెప్పారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రథసప్తమి పురస్కరించుకొని ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఇదే సందర్భంలో రాష్ట్ర స్థాయి సూర్య నమస్కారల పోటీ కూడా జరుగుతుందని తెలిపారు 25 సంవత్సరాల లోపు వారికి 25 సంవత్సరాల ఎగువ వయస్కులకు వేరువేరుగా పోటీలు ఉంటాయని తెలిపారు మహిళలకు పురుషులకు నాలుగు విభాగాల్లో నిర్వహించే పోటీల్లో పోటీల్లోని విజేతలకు నగదు బహుమతులను అందిస్తామని ప్రకటించారు అదేవిధంగా లక్ష సూర్య నమస్కారాలు ప్రదర్శనలో పాల్గొని అందరికీ సర్టిఫికెట్, మెడల్ అందిస్తామని పేర్కొన్నారు రిజిస్ట్రేషన్ ద్వారా ఆసక్తిగల విద్యార్థులు యువకులు యోగ సాధకులు ఆరోగ్యభిలాషులు ఈ రికార్డు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు తెలంగాణలో మొదటిసారి నిర్వహిస్తున్న ఈ అపూర్వపైవిద్య వైవిద్య ఆరోగ్య ప్రదర్శనలు లో అధిక సంఖ్యలో పాల్గొని సిద్దిపేట ఖ్యాతిని దశదిశలా చాటాలని కోరారు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ను సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి ఓ గారి చేతుల మీదుగా ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, ఉపాధ్యక్షులు కోమాండ్ల విక్రం రెడ్డి, వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, ప్రముఖ యోగా శిక్షకులు తోట సతీష్, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా ప్రధాన %తీ%కార్యదర్శి రాములు యోగా చీఫ్ ప్యాట్రన్ చిప్ప ప్రభాకర్ యోగా సభ్యులు సురేష్, రాజ్ కుమార్, దేవదాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ పర్యటన విజయవంతం చేయాలి

**–జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, నంగునూరు, జనవరి 17 : తెలంగాణ ప్రభుత్వం పట్టిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మోడల్ హౌస్ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల. పవన్ కుమార్ తెలిపారు ఈ భూమి పూజ రాష్ట్రమంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి హెూండా సురేఖ చేతుల మీదుగా చేయనున్నట్లు తెలిపారు. శనివారం నిర్వహించే ఈ కార్యక్రమానికి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ మరియు ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ ఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఇస్రో కిరీటంలో మరో కలికితురాయి

తొలిఅడుగు డెస్క్ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, ఇస్రో) ఘనమైన కిరీటంలో మరో కలికితురాయి చేరి మురిసింది. భవ్య భారతం మరో చారిత్రక అంతరిక్ష విజయం సగర్వంగా స్వంతం చేసుకుంది. 2024 ముగుస్తున్న శుభ గడియల్లో ఇస్రో ప్రయోగించిన 99వ పిఎస్-ఎల్వి-సి60 మానవరహిత అంతరిక్ష ఉపగ్రహాల అనుసంధాన (స్పేస్ డాకింగ్ ఎక్స్‌పరిమెంట్ మిషన్, స్పెడెక్స్) మిషన్‌ను 07 డిసెంబర్ 2024న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించగా 16 జనవరి 2025 వేకువ జామున అనుసంధాన లక్ష్యాన్ని ఛేదించడంలో విజయం సాధించిన అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన 4వ దేశంగా చేరడం ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలుస్తున్నది. ఈ అంతరిక్ష ఉపగ్రహ అనుసంధాన ప్రక్రియ విజయవంతం కావడంతో రానున్న రోజుల్లో ఇస్రో చేపట్టబోయే భారీ అంతరిక్ష యాత్రలకు కీలక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టనున్నది. స్పెడెక్స్ మిషన్ ద్వారా ఒక్కొక్కటి 220 కేజీల బరువు కలిగిన రెండు స్పేస్‌క్రాఫ్ట్ లేదా వ్యోమనౌకలను పిఎస్ఎల్వి రాకెట్ సహాయంతో భూమికి 475 కిమీ దూరంలో ఒకే కక్ష్యలో ఒక్కొక్క దానికి 15 కిమీ దూరం ఉండే విధంగా ప్రవేశపెట్టారు. ఈ రెండు స్పేస్‌క్రాఫ్టుల్లో ఒక దానిని 'టార్గెట్' అని, రెండవ దానిని 'చేజర్' అని పిలుస్తారు. ఈ రెండు వ్యోమనౌకలు 16 జనవరి 2025 ఉదయ వేళ వేగ నియంత్రణతో పరస్పరం దగ్గరకు తీసుకువచ్చి అనుసంధానం కావడంతో ఛేజర్ నెమ్మదిగా టార్గెట్‌కు చేరువై రెండు ఉపగ్రహాలు అనుసంధాన ప్రక్రియ పూర్తి కావడంతో స్పెడెక్స్ ప్రయోగం విజయవంతం అయినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు సగర్వంగా ప్రకటించారు. స్పేస్‌క్రాఫ్టుల అనుసంధాన ప్రక్రియ టెక్నాలజీ పునాదిగా రానున్న రోజుల్లో అనేక అత్యాధునిక అంతరిక్ష సవాళ్లను అధిగమించడానికి మార్గం సుగమం అయినట్లు వివరిస్తున్నారు. స్పెడెక్స్ ప్రయోగాలతో ఉపగ్రహాల రిపేరింగ్ లేదా సర్వీసింగ్, 2035 నాటికి అంతరిక్షంలో "భారతీయ అంతరిక్ష స్టేషన్" ఏర్పాటు, చంద్ర మండల సాంపిల్స్ తీసుకురావడం, ఒక ఉపగ్రహం లేదా వ్యోమనౌక నుంచి మరో దానికి మెటీరియల్ బదిలీ చేయడం, ఒక స్పేస్‌క్రాఫ్ట్ నుంచి మరో స్పేస్‌క్రాఫ్ట్‌లోకి మానవుల బదిలీ, విద్యుత్ శక్తి బదిలీ, చంద్ర మండలంపై ప్రయోగాలను ముమ్మరంగా చేయడం, వ్యోమనౌకలకు ఇంధనం అందించడం, వ్యోమనౌకల జీవితకాలాలను పెంచడం, బహురాకెట్ల ప్రయోగాలను సులభంగా చేయడం, మైక్రోగ్రావిటీలో భారీ మౌళిక వనరులను అసెంబ్లింగ్ చేయడం, ప్రైవేట్ భాగస్వామ్యాలతో అంతరిక్ష ప్రయోగాలకు ఊపిరులూదడం లాంటి అత్యాధునిక అంతరిక్ష ప్రయోగాలకు ప్రయోజనాలు చేకూరనుంది. 2023లో "చంద్రయాన్-3" ప్రయోగంతో ఎవరూ ప్రయత్నించని చంద్ర మండల దక్షిణ ధృవంపై వ్యోమనౌక కాలుమోపడంతో ఆ ఘనత సాధించిన నాలుగవ దేశంగా కీర్తిని గడించడం చూసాం, హర్షాతిరేకాలు వ్యక్తం చేసాం. అదే ఊపులో 2024లో ఇస్రో చేసిన అంతరిక్ష ప్రయోగాల్లో అంతర్జాతీయ అంతరిక్ష ప్రయోగాల యాత్రలో భారతం తన స్థానాన్ని పదిలపరుచుకోవడం సంతోషదాయకం. 2024లో ఇస్రో ప్రయోగించిన ముఖ్య ప్రయోగాల్లో ఎక్స్-రే అధ్యయన పిఎస్ఎల్వి-సి58, సౌర అధ్యయనానికి ఉద్దేశించిన ఆదిత్య-ఎల్1 హారంలో ఆర్బిట్, అత్యాధునిక వాతావరణ అంచనాకు ప్రయోగించిన జిఎస్ఎల్వి-ఎఫ్14/ఇన్సాట్-3డిఎస్, విపత్తు/ పర్యావరణ నిర్వహణకు ఈఓఎస్-08, సమాచార వితరణకు జిఎస్ఏటి-ఎన్2లతో పాటు ఏడాది చివరన విజయవంతంగా ప్రయోగించిన 99వ ఇస్రో ప్రయోగం "స్పెడెక్స్" ఉపగ్రహ అనుసంధాన ప్రయోగాలు భారత అంతరిక్ష పరిశోధనలకు మచ్చుతునకలుగా నిలుస్తున్నాయి. 2025 జనవరి చివర వారంలో ఇస్రో ప్రయోగించనున్న 100వ జిఎస్ఎల్వి ఎంకె-2 రాకెట్ మన ఇస్రో విజయ ప్రస్థానాన్ని కొనసాగించనుంది. 2028లో తొలి వీనస్ మిషన్ చేపట్టేందుకు ఇస్రో ఏర్పాట్లు చేస్తున్నది. 2027లో నిర్వహించనున్న మరో చంద్రయాన్-4 ప్రోగ్రామ్ ద్వారా చంద్ర మండలంపై సాంపుల్స్ సేకరించి మరో ఉపగ్రహ అనుసంధానంతో వాటిని తీసుకురానున్నారు. భారత అంతరిక్ష చరిత్రలో మరో వినూత్న అధ్యాయానికి తెర లేపిన ఇస్రో రానున్న రోజుల్లో పలు అత్యాధునిక సాంకేతిక కలిగిన ఉపగ్రహాల ప్రయోగంతో ప్రపంచ దేశాలను అబ్బుర పరచాలని, 2035 నాటికి మనదైన భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, నేటి డాకింగ్ ప్రయోగాలతో రేపటి అంతరిక్ష యాత్ర కొత్తపుంతలు తొక్కాలని కోరుకుందాం. స్పెడెక్స్ ప్రయోగం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన శాస్త్రవేత్తల బృందానికి శు భాకాంక్షలు తెలియజేద్దాం.

# సంపాదకీయం

సిఎం అభ్యర్థిలేని ఢిల్లీ ఎన్నికలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా, ఏ రాజకీయ పార్టీ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రజల ముందు ఉంచలేని పరిస్థితుల్లో జరుగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అధికార పార్టీకి ఎదురులేని నాయకుడైనప్పటికీ చట్టపరమైన చిక్కుల కారణంగా వారు ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చెప్పలేకపోతున్నారు. బిజెపి, కాంగ్రెస్ రెండింటికీ దేశ రాజధానిలో తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడానికి ప్రజాదరణ పొందిన లేదా బలమైన నాయకుడే లేరు. స్థానిక నాయకత్వం లేకపోవడంతో, వారు ఓటర్లను ఆకర్షించడానికి బయటి నుండి 'దిగుమతి చేసుకున్న' నాయకులు లేదా తమ హైకమాండ్‌లపై ఆధారపడుతున్నారు. మాజీ ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడిని తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడం ద్వారా బిజెపి గతంలో ఒకసారి తప్పటడుగు వేసింది. ఓటర్లను లేదా బిజెపి కేడర్‌ను కూడా ఆమె ఉత్సాహపరచడంలో విఫలమయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆమె పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత, ఆమె ప్రజాజీవితంలో ఎక్కడా కనిపించలేదు. అరవింద్ కేజ్రీవాల్ అధికార ఆప్‌కి కిరీటం లేని నాయకుడు కావడంతో సాధారణంగా అందరూ ఆ పార్టీ ముఖ్యమంత్రిగా భావిస్తున్నప్పటికీ ఆయన చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆయన అధికారిక ఫైళ్లపై సంతకం చేయలేరు లేదా సిఎం కార్యాలయంలోకి ప్రవేశింపలేరు. దానితో ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆప్ చెప్పలేకపోతున్నది. దానితో బిజెపి మార్గంలో ఆప్ కేజ్రీవాల్, సిఎం ఆతిశీ అనే డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ప్రస్తావిస్తున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి చాలా ముందుగానే తన అభ్యర్థులందరినీ ప్రకటించడం ద్వారా ఆప్ సౌకర్యవంతమైన స్థితిలో ఉండగా, అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ చివరి వరకు తికమకపడుతున్నాయి. అంతర్గత కలహాలు, బలమైన అభ్యర్థులను గుర్తించడంలో అనిశ్చితి వారి ఎంపికలను కష్టతరం చేశాయి. మొదట్లో, బిజెపి మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని సిఎం అభ్యర్థి కాబోతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల బలమైన వ్యూహాత్మక నిర్వహణతో హర్యానా, మహారాష్ట్రాలలో గొప్ప ప్రయోజనం పొందిన తర్వాత, బిజెపి ఇప్పుడు సొంతంగా సిఎం అభ్యర్థులను ప్రకటించే సాహసం చేయలేకపోతోంది.

26 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశరాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్థాలు, ఇవికాకుండా కాలుష్యం..ఇవన్నీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు లేకపోయినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక, సైతం బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఆప్ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజ్రీవాల్‌ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు.

వారు కేజ్రీవాల్ ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రజలను 'ద్వేషిస్తున్నాడని' ఆరోపించడంపై దృష్టి సారించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ నుండి తీసుకువచ్చిన నమోదిత ఓటర్లలో అకస్మాత్తుగా, వివరించలేని పెరుగుదల ఉందని ఆప్ అభ్యంతరాన్ని వ్యక్తం చేయడాన్ని వారు ఈ విధంగా ఉపయోగించుకునే ప్రయత్నాలు చేశారు. ఏదో ఒక దుష్ప్రచారంతో ఆప్‌ను ఆత్మరక్షణలో పడవేసి ప్రయత్నం కాకుండా నేరుగా ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునే విధంగా బిజెపి ప్రచారం చేయలేకపోతున్నారు. చివరకు ప్రధాన మంత్రి సైతం వ్యక్తిగత విమర్శలతో కేజ్రీవాల్ ప్రభావం ప్రజలపై తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. అంతేగాని, ఢిల్లీ రూపురేఖలను తాము ఏ విధంగా మార్చగలమో చెప్పే ప్రయత్నం చేయడం లేదు. గతంలో యుపిఎ హయాంలో ఢిల్లీకి ఇతర రాష్ట్రాల మాదిరిగా పూర్తి రాష్ట్రస్థాయి అధికారాలు ఇవ్వాలని ఆందోళనలు జరిపిన బిజెపి గత పదేళ్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారాలను గణనీయంగా తగ్గించి వేసింది. పేరుకు రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఓ మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఢిల్లీ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి మార్చివేసింది. మరోవంక జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని స్వయంగా ప్రధాని మోడీ హామీ ఇచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఆ దిశలో ఎటువంటి చర్యలకు పాల్పడటం లేదు. దానితో ఢిల్లీ ప్రభుత్వంలో గణనీయ మార్పులను తీసుకురాగలమనే భరోసాను ప్రజలలో బిజెపి కలిగించలేకపోతున్నది. ఢిల్లీ తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న సమయంలో పొరుగున ఉన్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేకపోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. అంబేద్కర్‌పై ఇటీవల రాజ్యసభలో హోం మంత్రి అమిత్ షా మాట్లాడిన విధానం ఈ పార్టీ పట్ల దళిత వర్గాలలో ప్రతికూల సంకేతాలు వ్యాపించేందుకు దోహదపడుతున్నాయి.

# హిందీ సాహిత్య దిగ్గజం

తొలిఅడుగు డెస్క్ : డాక్టర్ హరివంశ్ రాయ్ బచ్చన్ ( 1907 నవంబరు 27 – 2003 జనవరి 18) 20 వ శతాబ్దం ప్రారంభంలో హిందీ సాహిత్యంలోని నయీ కవితా సాహిత్య ఉద్యమం లోని భారతీయ కవి. హిందీ సాహిత్యంలో సాటిలేని వారసత్వా న్ని మిగిల్చిన సాహిత్య దిగ్గజం ఆయన. 20వ శతాబ్దపు ఛాయా వాద ఉద్యమం మార్గదర్శకునిగా పరిగణించబడే హరివంశ్ రాయ్ బచ్చన్ గురించి ప్రస్తావించ కుండా హిందీ సాహిత్యం గురించి ప్రస్తావిం చడం సాధ్యం కాదు. 60 సంవత్స రాల పాటు సాగిన సాహిత్య జీవితంతో, బచ్చన్ 30కి పైగా కవితలు రాశారు. ప్రతి ఒక్కటి శక్తివంతమైన చిత్రాలతో, సమ కాలీన సామాజిక, రాజకీయ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉన్నాయి. హరివంశ్ రాయ్ బచ్చన్ బ్రిటిష్ ఇండియా లోని యునైటెడ్ ప్రావి న్సెస్ ఆఫ్ ఆగ్రా లోని ప్రతాప్ గఢ్ జిల్లాకు చెందిన బాబు పట్టి గ్రామం లో కాయస్థ కులంలోని శ్రీవాస్తవ వంశానికి చెందిన అవధి భారతీయ హిందూ కుటుంబంలో నవంబర్ 27, 1907న జన్మించారు. ఆయన ముందు శ్యామాను వివాహం చేసుకోగా, ఆమె త్వరగా మరణించడంతో మళ్లీ తేజీ బచ్చన్‌ను వివాహం చేసుకున్నారు. అనేక ప్రసిద్ధ కవితలు వ్రాసారు. సిల్సిలా (1981), ఆలాప్ (1977) మరియు ఫిర్ భీ (1972) అనే బాలీవుడ్ చిత్రాలలో గీత రచయి తగా కూడా పనిచేశారు. 1941 నుండి 1957 వరకు, అలహా బాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల విభాగంలో అధ్యాపకునిగా బోధించారు. ఆ తరువాత రెండు సంవత్స రాలు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన సెయింట్ కాథరీన్ కళా శాలలో ప్రఖ్యాత ఐరిష్ రచయిత డబ్ల్యు.బి.యీట్స్ రచనలపై పి.హెచ్.డి చేసారు. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో పి హెచ్ డి చేసిన మొదటి భారతీయునిగా గుర్తింపు పొందారు. హరివంశ్ రాయ్ హిందీ కవిత్వం రాసేటప్పుడు సాధారణంగా సాంప్ర దాయంగా ఉపయోగించే శ్రీవాస్తవ వంశ పేరుకు బదులుగా "బచ్చన్" (బాలుడు) అనే కలం పేరును ఉపయో గించారు. భారత దేశానికి తిరిగి వచ్చిన తరువాత, అలహాబాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల సాహిత్యం బోధించారు. అలహా బాద్‌లోని ఆల్ ఇండియా రేడియోలో కూడా పని చేశారు. బచ్చన్ అనేక హిందీ భాషలలో (హిందూస్థానీ, అవధి) నిష్ణాతులు. దేవనాగరి లిపిలో రాసిన కవితల్లో హిందూస్థానీ పదజాలం విస్తృతంగా వాడారు. ఒమర్ ఖయ్యామ్ చేత పర్షియన్, ఉర్దూ కవిత్వం పట్ల ప్రభావితమయ్యారు. బచ్చన్ తన ప్రారంభ రచన మధుశాల ద్వారా అనూహ్య గుర్తింపు పొందారు. సామాన్యుడి దృక్కోణంలో రాసిన ఆయన కవితలు దేశంలోని అసంఖ్యాక సామాన్యులకు స్వరం వినిపిం చాయి. బచ్చన్ కవిత్వం స్వేచ్ఛ కోసం సామాన్యుని కోరిక, జీవితం, మరణం, ప్రేమ, వాంఛ మొదలైన అనేక ఇతి వృత్తాలతో ముడి పడి ఉంది. హరివంశ్ రాయ్ అనేక కవితలు ఆయన వ్యక్తిగత జీవితం, విషాదాల నుండి ప్రేరణ పొందాయి. బచ్చన్ రచించిన చాలా కవితలలో ప్రేమికుడి వేదన ప్రధానమైన ఇతివృత్తాలలో ఒకటిగా నిలిచింది. మధుశాల అనేది 135 పద్యాల కవిత్వం, ఇది హరివంశరాయ్ బచ్చన్‌ను ఎనలేని గుర్తింపు తెచ్చి పెట్టింది. ఆంగ్లం, మలయాళం, బెంగాలీ మరియు మరాఠీలోకి అనువదించ బడింది. హరివంశ్ రాయ్ బచ్చన్ రచించిన అత్యంత ప్రజాదరణ పొందిన కవితలలో ఇది ఒకటి. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే వారికి ప్రేరణగా బచ్చన్ అగ్నిపథ్' అనే కవితను రాశారు. 1969లో సాహిత్య అకాడమీ అవార్డుతో బచ్చన్ ను సత్క రించారు. 1976 లో హిందీ సాహిత్యానికి చేసిన సేవకు గాను పద్మ భూషణ్ పురస్కారాన్ని అందు కున్నారు. ఆయన భార్య తేజీ బచ్చన్ సామాజిక కార్యకర్త. హరివంశ్ రాయ్ కుమారుడు, మనుమడు పరిచయం అక్కరలేని ప్రఖ్యాత హిందీ నటులు అమితాబ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్. హిందీ సాహిత్యంలో తనదంటు ప్రత్యేక ముద్ర వేసుకున్న బచ్చన్ దీర్ఘకాలిక అనారోగ్యానికి గురై, 2003 జనవరి 18న తనువు చాలించారు.

# నటపరిపాలనా సార్వభౌముడు ఎన్‌టిఆర్

తొలిఅడుగు డెస్క్ : తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో, ప్రేమతో, ముద్దుగా పిలుచుకునే నందమూరి తారక రామారావు, అటు సినీరంగంలో అటు రాజకీయ రంగంలో మకుట రహిత మహారాజుగా ఖ్యాతిని ఆర్జించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. నటనకే పరిమితం కాక, పలు చిత్రాలను నిర్మించి, మరి ఎన్నింటికో దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. సినీ కళామతల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకొని, రాజకీయ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది మాసాల్లోనే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించి, హస్తానికి అధికారాన్ని గతం చేసి, తెలుగుదేశం పక్షాన హస్తగతం చేసుకున్నారు. మూడు విడతలుగా ఏడు సంవత్సరాల పాటు అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగు భాషకు, తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, అభిలాంధ్ర అందాల నటుడు నందమూరి తారక రాముడు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయునిగా వెలుగొందారు ఆయన. ఎన్టీఆర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు"గా ఖ్యాతిగాంచారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సుయోధనుడు రావణుని వంటి పౌరాణిక పాత్రల తో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద చిత్రాలలో విభిన్న పాత్రలను పోషించారు. సాటిలేని మేటిగా "చిత్రసీమ రారాజుగా భాసిల్లిన స్థితప్రజ్ఞులు రామారావు, 44 ఏళ్ల సినీ ప్రస్థానంలో, 13 చారిత్రక, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలతో పాటు పలు తెలుగు, తమిళ చలన చిత్రాలలో విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది మాసాల కాల వ్యవధి లోనే, అప్పటి వరకు అప్రతిహతంగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పగ్గాలు చేత బుచ్చుకుని, ఎనిమిదేళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో స్థిర స్థానం పొందారు. 1923 మే న కృష్ణాజిల్లా పామూరు మండలం నిమ్మకూరులో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించి, తారక రాముని"గా నామాంకితులై, విజయవాడ మున్సిపల్ స్కూల్లో, తర్వాత ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో చదివారు. "కవి సామ్రాట్" విశ్వనాథ సత్య నారాయణ తెలుగు భాష ఉపాధ్యాయునిగా రామారావుకు "ఆడ వేషం" వేసే అవకాశం కల్పిస్తే, మీసాలు తీయకనే నటించి, "మీసాల నాగమ్మ" పిలువ బడ్డారు. విద్యాభ్యాస సమయంలో ఆస్తి హరించుకు పోగా, కొద్ది రోజులు పాల వ్యాపారం, కిరాణా షాపు, ఒక ముద్రణాలయాన్ని నడిపారు. 1942 లో మేనరికంగా బసవ తారకంను వివాహ మాడారు. నాటి ప్రఖ్యాత నటులు "కొంగర జగ్గయ్య, రక్త కన్నీరు నాగభూషణం, కె.వి.ఎస్. ముక్కామల" లాంటి నటులతో "నేషనల్ ఆర్ట్ థియేటర్" నాటక సంస్థను స్థాపించారు. తర్వాత కాలంలో సదరు సంస్థ కొన్ని చిత్రాలు కూడా తీసింది. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ, కుమారులు కాగా, పురంధరేశ్వరి, భువనేశ్వరి, ఉమా మహేశ్వరి కూతుళ్ళు కలిగారు. 1947లో పట్టభద్రులై మద్రాసు సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి 1100 మందికి, ఏడుగురిలో ఎంపికై సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొంది, తన కార్యక్షేత్రం సినీ రంగంగా ఎంచి, ఉద్యోగాన్ని వదిలారు. ప్రముఖ సినీ నిర్మాత బి.ఎ.సుబ్బారావు రామారావును మద్రాసు పిలిపించి, "పల్లెటూరి పిల్ల" చిత్రంలో కథానాయకుడి పాత్రను 116 రూపాయల పారితోషకం అందించారు. అయితే 1949 లో విడుదలైన "మన దేశం" ఎన్టీఆర్ కెమెరా ముందు నిలిచిన తొలి చిత్రం అయింది. తర్వాత దర్శకుడు యోగానంద్ కలిసి మద్రాసులో చిన్న గదికి మకాం మార్చారు. 1951లో నటించిన, నాటికీ నేటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిన పాతాళభైరవి" చిత్రం. 10 కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకుంది. 1956 లో లిమాయాబజార్' చిత్రానికి ఎన్టీఆర్ తీసుకున్న 7500 రూపాయల పారితోషికం నాడు అత్యధికం. తర్వాత భూకైలాస్" "వెంకటేశ్వర మహత్యం" భారీ విజయాలు సాధించగా, "శ్రీమద్విరాటపర్వం"లో ఐదు పాత్రలు పోషించి ఔరా అనిపించు కున్నారు. 1952 నుండి ఎన్టీఆర్ పారితోషికం లక్షల్లోకి చేరింది. "లవకుశ", "సీతారామ కళ్యాణం", "దాన వీర శూర కర్ణ", "నర్తనశాల", "విశ్వామిత్ర" లాంటి చిత్ర రాజాలు, ఆయన నటనకు కలికి తురాయిలుగా నిలిచాయి. "న భూతో న భవిష్యతి" అనిపించాయి. "అడవి రాముడు" "యమగోల" బాక్సాఫీసు విజయాలు సాధించాయి. చిత్ర సీమలో రారాజుగా ఉన్న ఎన్టీఆర్ "ప్రజా సేవ" వైపు తమ దృష్టిని మరల్చారు. 1978లో రాష్ట్ర కాంగ్రెస్ లో కుమ్ము లాటలు, ఐదేళ్లలో 4గురు సీఎంలు మారడం, ఢిల్లీలో అధిష్టాన నిర్ణయానుసారం, సీఎంలు ఎన్నుకోబడిన సాంప్రదాయం, కాంగ్రెసు ప్రతిష్టను దిగజార్చడం జరిగింది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# బంగారం కొనాలనుకునే వారికి షాకిస్తున్న ధరలు..



**తొలిఅడుగు డెస్క్ :** దేశంలో బంగారం ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా పరుగులు పెడుతున్న పసిడి ధరలు శుక్రవారం ఉదయం మరింత పెరిగాయి. దీంతో హైదరాబాద్, విజయవాడతోపాటు దేశీయ మార్కెట్లో బంగారం ధరలు పెరిగాయి. బంగారం కొనాలనుకునేవారికి ధరలు షాకిస్తున్నాయి. రోజు రోజుకీ పసిడి ప్రియులకు నిరాశే ఎదురవుతుంది. ఇటీవల వరుసగా పెరుగుకుంటూ వస్తున్న బంగారం ధరలు.. తగ్గుతాయనుకుంటే ఇప్పట్లో అది జరిగేలా కనిపించడం లేదు. గురువారం స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు.. శుక్రవారం ఉదయం 6.30 నిమిషాల సమయానికి భారీగా పెరిగాయి. దీంతో గోల్డ్ రేట్ తగ్గుతుందేమోనని ఎదురుచూసిన వారికి మాత్రం నిరాశే మిగిలింది. ఈరోజు పసిడి ధరలు మరింత పెరగడంతో దేశీయ మార్కెట్లో బంగారం ధరలలో మార్పులు జరిగాయి. అటు ఇంటర్నేషనల్ మార్కెట్లో సైతం బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. శుక్రవారం ఉదయం నాటికి దేశీయ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.80,630గా ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేట్ రూ.73,910వద్ద కొనసాగుతుంది. నిన్న 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ రేట్ రూ. 80,620 ఉన్న సంగతి తెలిసిందే. ఇక దేశంలోని పలు ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 80,630 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,910కి చేరింది. ఇక విజయవాడ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 80,630 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,910కి చేరింది. అటు విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ ప్రాంతాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి. దేశీయ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.80,780 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేట్ రూ.74,060గా ఉంది. ఇక ఆర్థిక రాజధాని ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేట్ 80,630 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 73,910గా వద్ద కొనసాగుతుంది. ఇక చెన్నై, కోల్ కత్తా, బెంగుళూరు, కేరళ, పూణెలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. అహ్మదాబాద్ లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.80,680 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేట్ రూ.74,960గా ఉంది.

# ఇన్ఫోసిస్ లాభాల్లో 11.5 శాతం వృద్ధి




**తొలిఅడుగు డెస్క్ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో దిగ్గజ ఐటి సేవల కంపెనీ ఇన్ఫోసిస్ 11.46శాతం పెరుగుదలతో రూ.6,806 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో 6,106 కోట్ల లాభాలు నమోదు చేసింది. క్రితం క్యూ3లో కంపెనీ రెవెన్యూ 7.58 శాతం పెరిగి రూ.41,764 కోట్లకు చేరింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.38,821 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. గడిచిన క్యూ3లో కంపెనీ నిర్వహణ లాభాల్లో 21.3 శాతం వృద్ధి సాధించింది. క్లయింట్లకు దగ్గర కావడంపై దృష్టి కేంద్రీకరించామని ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పరేఖ్ తెలిపారు. వైవిధ్యభరితమైన డిజిటల్ ఆఫరింగ్స్‌తో విజయం సాధించగలమని చెప్పడానికి తమ ఆర్థిక ఫలితాలే నిదర్శనమన్నారు. డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీలో కొత్తగా 5,591 మంది ఉద్యోగులు చేరారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,23,379 మందికి చేరుకుందని ఆ కంపెనీ తెలిపింది.


# దేశంలోనే అతిపెద్ద మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో




**తొలిఅడుగు డెస్క్:** భారతదేశంలోనే అతిపెద్ద మొబిలిటీ ఎక్స్‌పో అయిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025ను జనవరి 17 న ఉదయం 10:30 గంటలకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఎక్స్‌పో మొత్తం మొబిలిటీ వాల్యూ చైన్‌ను ఒకే గొడుగు కింద ఏకం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జనవరి 17న 'ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025'ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద మొబిలిటీ ఎక్స్‌పో, ఇది మొబిలిటీ రంగంలోని అన్ని అంశాలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. జనవరి 17 నుండి 22 వరకు భారత్ మండపం యశోభూమి, ఇండియా ఎక్స్‌పో సెంటర్, గ్రేటర్ నోయిడాలోని మార్ట్ అనే మూడు ప్రదేశాలలో ఎక్స్‌పో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 9 ప్రదర్శనలు, 20కి పైగా సమావేశాలు, పెవిలియన్లు ఉంటాయి. దీనితో పాటు, వివిధ రాష్ట్రాల ప్రత్యేక సమావేశాలు మొబిలిటీ రంగంలో తమ విధానాలు, పథకాలను ప్రదర్శిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎగ్జిబిటర్లు, సందర్శకులతో ఈవెంట్ ప్రపంచ ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఇది ఇంజినీరింగ్ ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ భారతదేశం, ఇతర భాగస్వామ్య సంస్థల సహకారంతో కేంద్ర ప్రభుత్వ మద్దతుతో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే, భారతదేశంలో ఆటోమొబైల్ అమ్మకాలు 2024లో 11.6% వృద్ధిని నమోదు చేయడం గమనార్హం, మొత్తం అమ్మకాలను 25 మిలియన్ యూనిట్లకు తీసుకువెళ్లింది. ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద సంఖ్య. ద్విచక్ర వాహనాల అమ్మకాలు 1.95 కోట్ల యూనిట్లలో 14.5% వృద్ధి చెందడం ఈ వృద్ధికి ప్రధాన కారణం. ప్యాసింజర్ వాహనాలు, మూడు చక్రాల వాహనాలు కూడా రికార్డు స్థాయిలో అమ్మకాలను నమోదు చేశాయి. 2024లో, భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద కార్ మార్కెట్‌గా కొనసాగుతుంది. అక్టోబర్ నుండి డిసెంబర్ త్రైమాసికంలో, ప్యాసింజర్ వాహనాలు, వాణిజ్య వాహనాలు మరియు త్రిచక్ర వాహనాలు ఎన్నడూ లేని విధంగా అత్యధిక వృద్ధిని నమోదు చేశాయి.

# రిలయన్స్‌కు రూ.18,540 కోట్ల లాభాలు

**తొలిఅడుగు డెస్క్ :** ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అంచనాలు మించి రెవెన్యూ, నికర లాభాలు సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 7.4 శాతం వృద్ధితో రూ.18,540 కోట్ల నికర లాభాలు సాధించింది. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 7 శాతం పెరిగి రూ.2.43 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. రిలయన్స్ రూ.18,330 కోట్ల మేర లాభాలు, రూ.2.39 లక్షల కోట్ల రెవెన్యూ సాధించొచ్చని మార్కెట్ నిపుణులు వేసిన అంచనాల కంటే మెరుగైన ఫలితాలు ప్రకటించడం విశేషం. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ 2024-25 క్యూ3లో 26 శాతం వృద్ధితో రూ.6,861 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.5,447 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.27,697 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో 19.4 శాతం వృద్ధితో రూ.33,074 కోట్లకు ఎగిసింది. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన క్యూ3లో వినియోగదారుడి నుంచి సగటు రెవెన్యూ (ఎఆర్‌పియు) 12 శాతం పెరిగి రూ.203.3గా నమోదయ్యిందని తెలిపింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి జియో వినియోగదారుల సంఖ్య 48.2 కోట్లుగా ఉందని తెలిపింది.



# ఆహారాన్ని వండిన వెంటనే తినడం లేదా?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** కొన్ని ఆహారాలను మళ్లీ వేడి చేయడం వల్ల అవి విషపూరితంగా మారుతాయి. బచ్చలికూర, క్యారెట్, ముల్లంగి వంటి కూరగాయలలో నైట్రేట్ ఎక్కువగా ఉంటుంది. ఇవి మళ్లీ వేడి చేయడం ప్రమాదకరం. రైస్, ఎగ్స్, చికెన్ లాంటి వాటిలో బాక్టీరియా పెరిగి ఆహారాన్ని విషపూరితం చేస్తుంది. బంగాళదుంపలు, పుట్టగొడుగులు మళ్లీ వేడి చేయడం వల్ల వాటి పోషకాలు దెబ్బతింటాయి. నూనెలు పదేపదే వేడి చేయడం కూడా ఆరోగ్యానికి హాని చేస్తుంది. సీఫుడ్ విషపూరితం కాకుండా వండిన వెంటనే తినాలి. మొత్తం మీద, ఆహారాన్ని తాజాగా వండి వెంటనే తినడం ఆరోగ్యానికి మంచిది. మన ఇంట్లో పెద్దవాళ్లకి ఇంకా కొంతమందికి ఒక అలవాటు ఉంటుంది. అదేంటంటే కొన్ని వంటలు చేశాక చల్లగా ఉందని వేడి చేయడం లేదా మిగిలిన ఆహారాన్ని వేడి చేసి తినడం వంటిది. అయితే ఇలా చేయడం ఆరోగ్యానికి హానికరం అని నిపుణులు సూచిస్తున్నారు. బచ్చలికూర, క్యారెట్, ముల్లంగి: ఈ కూరగాయల్లో నైట్రేట్లు ఎక్కువగా ఉంటాయి. మళ్లీ వేడి చేయడం వల్ల ఇది విషపూరితంగా మారుతుంది. ముఖ్యంగా బచ్చలికూరలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని కనుక మళ్లీ వేడి చేస్తే ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. రైస్ తో జాగ్రత్త: వండిన రైస్ ని ఫ్రిజ్‌లో ఉంచి మళ్లీ వేడి చేస్తే అందులో బాసిల్లస్ సెరియస్ అనే బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది ఆహార పదార్థాన్ని విషపూరితం చేసే అవకాశం ఉంది. కాబట్టి రైస్ తాజాగా తినడం లేదా నిల్వ ఉంచే పద్ధతులను పాటించడం అవసరం. ఎగ్స్ వెంటనే తినడం మంచిది: ఎగ్స్ ప్రోటీన్‌తో నిండిన ఆహారం. కానీ మళ్లీ వేడి చేయడం వల్ల ప్రోటీన్ విషపూరిత లక్షణాలను పొందుతుంది. ఇది జీర్ణక్రియను దెబ్బతీస్తుంది. కాబట్టి ఎగ్స్ తో చేసిన ఏ రకమైన వంటనైనా సరే వెంటనే తినడం మంచిది. చికెన్ కర్రీ: చికెన్‌ను ఫ్రిజ్‌లో ఉంచి మరుసటి రోజు వేడి చేస్తే అది జీర్ణక్రియకు ఇబ్బందిని కలుగజేస్తుంది. ప్రోటీన్లు ఎక్కువ ఉండడంతో మళ్లీ వేడి చేయడం వల్ల అవి అనారోగ్య సమస్యలకు దారి తీస్తాయి. కాబట్టి చికెన్‌ను తాజాగా వండి తినడం మంచిది. ఆయిల్స్: ఆలివ్ నూనె, అవిసె నూనె వంటి నూనెల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. కానీ ఇవి పదేపదే వేడి చేయడం వల్ల ఆరోగ్యానికి హాని చేసే అవకాశం ఉంది. కాబట్టి ఈ నూనెలను వేడి చేయకుండా వాడే పద్ధతిలో చేసి ఉపయోగించుకోవడం మంచిది. సీఫుడ్: సీఫుడ్‌ని వండిన వెంటనే తినాలి. ఫ్రిజ్‌లో పెట్టి మళ్లీ వేడి చేస్తే ఇది ఫుడ్ పాయిజనింగ్‌కు దారితీస్తుంది. కాబట్టి సీఫుడ్‌ను తాజాగా తీసుకోవడమే ఆరోగ్యానికి మంచిది. ఇలా కొన్ని ఆహారాలను మళ్లీ వేడి చేయడం వల్ల అవి విషపూరితంగా మారే అవకాశాలు ఉంటాయి. నైట్రేట్, ప్రోటీన్, ఫ్యాటీ యాసిడ్లు ఉన్న పదార్థాలు మళ్లీ వేడి చేయకూడదు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వండిన వెంటనే ఆహారం తీసుకోవడం చాలా మంచిది.



## ప్రతిరోజూ షేవింగ్ చేసుకుంటున్నారా..!

**తొలిఅడుగు, ఆరోగ్యం :** కొన్ని రకాల ఉద్యోగాలు చేసేవారు ప్రతి రోజూ షేవింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో కొంత మంది రోజూ గడ్డాన్ని షేవ్ చేస్తూ ఉంటారు. ఉదయం లేవగానే ఈ పనే మొదలు పెడతారు. ఇలా షేవింగ్ చేయవచ్చా? ప్రతి రోజూ షేవింగ్ చేసుకోవడం కొంత మందికి ఉండే అలవాటు. రోజూ ఉదయం లేవగానే గడ్డం గీసుకుంటూ ఉంటారు. మరికొందరు అయితే రోజుల తరబడి అలానే ఉంచుకుంటారు. కానీ ప్రతి రోజూ గడ్డం గీసుకోవచ్చా? షేవింగ్ క్రీమ్ వాడటం వల్ల ఏదన్నా హాని జరిగే అవకాశం ఉందా! గడ్డాన్ని ప్రతి రోజూ షేవింగ్ చేయడం వల్ల ఎలాంటి హాని జరగదు. గడ్డాన్ని ప్రతిరోజూ క్లీన్ చేయడం వల్ల దుమ్ము, ధూళి అనేవి ముఖంపై పేరుకుపోకుండా ఉంటాయి. దీని వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అదే గడ్డాన్ని అలానే ఉంచేయడం వల్ల చర్మ రంధ్రాలు మూసుకుపోయే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి గడ్డాన్ని ప్రతిరోజూ కడగాలి. ప్రతిరోజూ షేవింగ్ చేసుకునే అలవాటు ఉంటే.. సరైన షేవింగ్ క్రీమ్ ఎంచుకోవాలి. లేకుంటే చర్మ సమస్యలు రావచ్చు. డైలీ షేవింగ్ చేసుకునే అలవాటు ఉంటే సరైన ట్రిమ్మర్ లేదా రేజర్ వాడాలి. అలాగే ప్రతిరోజూ షేవ్ చేసుకోకపోయినా.. వారానికి ఒకసారి అయినా షేవింగ్ చేసుకోవడం వల్ల చర్మానికి మంచిది. ప్రతిరోజూ షేవింగ్ చేయడం వల్ల చర్మం కూడా మంటగా ఉంటుంది. కాబట్టి చర్మ నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం. ఇలాంటి వారు మంచి షేవింగ్ క్రీమ్ ఎంచుకోవడం ఎంచుకోవాలి.



# ఇడ్లీ పిండిని పర్‌ఫెక్ట్‌గా తయారీ ఎలా?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఇడ్లీ సాఫ్ట్‌గా రావాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. నాణ్యమైన మినపప్పు, సరైన కొలతల్లో బియ్యం కలపడం ముఖ్యం. మినపప్పును 2-3 గంటలు నానబెట్టి ముందుగా రుబ్బాలి. బియ్యాన్ని గట్టిగా రుబ్బడం మంచిది. పిండిని కనీసం 8 గంటలపాటు పులువనివ్వాలి. బియ్యం నానబెట్టిన నీటిని రుబ్బడంలో వాడితే ఇంకా మంచి ఫలితం వస్తుంది. ఇడ్లీ 3-4 నిమిషాల్లో ఆవిరిలోనే ఉండాలి. ఎక్కువ సమయం పెడితే గట్టిగా అవుతాయి. ఈ సూచనలు పాటిస్తే ఇడ్లీలను సాఫ్ట్ గా, మెత్తగా తయారు చేసుకోవచ్చు. మనలో చాలా మందికి ఇడ్లీ చేయడంలో కొన్ని చిన్న చిన్న పొరపాట్లు జరుగుతుంటాయి. ఈ పొరపాట్ల కారణంగా ఇడ్లీ గట్టిగా అవుతుంటాయి. ఇడ్లీ సాఫ్ట్ గా, మెత్తగా రావాలంటే కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు. మీరు అనుకున్నట్లు వస్తాయి. ఇడ్లీ సాఫ్ట్ గా రావాలంటే మంచి నాణ్యమైన మినపప్పు అవసరం. ఆ మినపపప్పు తాజాగా ఉండాలి. కొంతమంది ఇడ్లీకి సోడా వేస్తుంటారు. ఇలా చేయకూడదు. సోడా అవసరం లేకుండానే మంచి ఇడ్లీని మీరు చేసుకోవచ్చు. సోడా వేయడం వల్ల మాత్రం ఇడ్లీ రుచిని మార్చేస్తుంది. మినపప్పును 2-3 గంటలే నానబెట్టాలి. ఎక్కువ సమయం నానబెట్టినా.. తక్కువ సమయం ఉంచినా ఇడ్లీ సాఫ్ట్ గా ఉండవు. మినపప్పు 1 కప్పు అయితే బియ్యం 4 కప్పులు కలుపుకోవాలి. ఇదే సరైన కొలత. మినపప్పును ముందుగా రుబ్బాలి. తర్వాత బియ్యాన్ని రుబ్బడం చేయాలి. మినపప్పు రుబ్బేటప్పుడు నీరు కొద్ది కొద్దిగా కలుపుతూ రుబ్బాలి. ఒక్కసారిగా నీరు పోస్తే మినపపప్పు సరిగ్గా రుబ్బుకోదు. మినపప్పును క్రీమ్ మాదిరిగా మెత్తగా రుబ్బాలి. ఒక విధంగా చెప్పాలంటే రుబ్బిన ఈ మినపప్పును కప్పు వాటర్ లో వేస్తే అది పైకి తేలాలి అప్పుడు ఇడ్లీలు సాఫ్ట్ గా వస్తాయి. బియ్యాన్ని కూడా బాగా మెత్తగా కాకుండా కాస్త గట్టిగా రుబ్బాలి. ఇది ఇడ్లీకి మంచి దృఢత్వాన్ని ఇస్తుంది. బియ్యం నానబెట్టిన నీటినే ఉపయోగిస్తే ఇంకా బాగుంటుంది. ఇడ్లీ సాఫ్ట్ గా రావాలంటే రుబ్బిన ఈ ఇడ్లీ పిండిని కనీసం 8 గంటలపాటు పులువనియ్యాలి. అంత సమయం లేకపోతే ఇడ్లీ గట్టిగా తయారవుతుంది. మీరు అనుకున్నట్లు సాఫ్ట్ గా రావు. ఇడ్లీ కేవలం 3-4 నిమిషాల్లోనే ఆవిరిలో ఉడుకుతుంది. ఎక్కువ సమయం పెట్టడం వల్ల ఇడ్లీ గట్టిపడిపోతుంది. కనుక సరైన సమయానికి అవి తీసేయాలి. ఈ చిన్న చిట్కాలు పాటిస్తే మీ ఇడ్లీ చెక్కుచెదరకుండా మంచిగా సాఫ్ట్ గా, మెత్తగా, రుచిగా ఉంటాయి. ఇప్పుడు మీరు కూడా పర్‌ఫెక్ట్ ఇడ్లీ పిండి తయారు చేసి అందరిని మెప్పించండి.



# రుచికరమైన అప్పడాలను చేయండిలా !

**తొలిఅడుగు, ఆరోగ్యం :** భోజనం చేసాక కడుపు ఫుల్ అయినా ఫీలింగ్ రావాలి అంటే మనం తినే భోజనం వేళ అప్పడాలు ఉండాల్సిందే. కానీ మార్కెట్ ప్రతీ సారి వెళ్లి తెచ్చుకోలేముగా.. అలాంటి వారి కోసమే చిన్న వంటకం. మినపపిండితో ఇంట్లోనే కరకరలాడే అప్పడాలను సులభంగా తయారు చేయండి. ఒక కప్పు మినపపిండితో సుమారుగా 50 అప్పడాలను తయారుచేసుకోవచ్చు. పైగా ఇంట్లో అందుబాటులో ఉండే పదార్థాలతోనే.


మార్కెట్ వెళ్లే అవసరం లేకుండా ఇంట్లోనే రుచికరమైన అప్పడాలను చేయండిలా ! మన ఇంట్లో సాధారణంగా సాంబర్ చేసినప్పుడు లేదా పప్పులతో పలు రకాల వంటకాలు చేసినప్పుడు మనకు వెంటనే గుర్తుకు వచ్చేది అప్పడాలు. ఇవి లేకపోతే భోజనం చేసినా కడుపు ఫుల్ అయినా ఫీలింగ్ రాదు. అందుకే దాదాపు అందరి ఇళ్లలో అప్పడాలు ఉంటాయి. కొంతమంది ఇంట్లోనే తయారు చేస్తారు. మరికొంత మంది మార్కెట్లో నుండి కొనుగోలు చేస్తారు. ఇలాంటి వారి కోసమే నేను సింపుల్ రెసిపీని తెచ్చాను. ఈ వంటకాన్ని ఎవరైనా ఈజీగా చేయొచ్చు. ఒక కప్పు మినపపిండితో సుమారుగా 50 అప్పడాలను తయారుచేసుకోవచ్చు. పైగా ఇంట్లో అందుబాటులో ఉండే పదార్థాలతోనే

అప్పడాల తయారికి కావాల్సిన పదార్థాలు: మినపపిండి బేకింగ్ సోడా ఉప్పు నువ్వుల నూనె

తయారీ విధానం: 250 గ్రాముల తెల్ల మినపప్పును తీసుకుని మిక్సీలో మెత్తని పొడిలా చేసుకోవాలి. ఇలా పట్టిన మినపపిండి పౌడర్‌కు టీస్పూన్ బేకింగ్ సోడా, 1 టీస్పూన్ ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ పిండిని కొద్దికొద్దిగా నీళ్లు కలుపుతూ చపాతీ పిండిలా ముద్దలా చేసుకోవాలి. మినపపిండి నీటిని ఎక్కువగా పీలుచుకుంటుంది. కాబట్టి అవసరమైనంత మాత్రమే నీరు వేసుకోవాలి. పిసుకుతున్నప్పుడు 2 టేబుల్ స్పూన్ల నువ్వుల నూనె కలిపితే ముద్ద మృదువుగా అవుతుంది. ముద్ద సిద్ధమైపోయిన తర్వాత దాన్ని 8 సమాన ముద్దలుగా విభజించాలి. ప్రతి ముద్దను చపాతీలా పలుచగా చేయాలి. అరకుప్పు మైదా పిండి చల్లి పొరలా పలచగా తేలికగా చేసిన తర్వాత డబ్బా మూత లేదా చిన్న గ్లాస్‌తో రౌండ్ షేప్ లో కట్ చేసుకోవాలి. కట్ చేసిన అప్పడాలను వెళ్తురు బాగా ఉండే చోట, ఎండ ఉన్న చోట ఉంచి బాగా ఎండబెట్టాలి. ఎండి విరిగిపోయే దశకు వచ్చే వరకు ఎండబెట్టాలి. పూర్తిగా ఎండిన అప్పడాలను నూనెలో వేడి చేసి కరకరలాడేలాగా ఫ్రై చేసుకోవచ్చు. ఈ విధంగా ఇంట్లోనే సులభంగా రుచికరమైన అప్పడాలను తయారుచేసి తింటూ ఆనందించండి.



# అఘోరాల మధ్య అఖండ 2 తాండవం



**తొలిఅడుగు,** హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ పూర్తి చేసుకుని మరో సంచలనం కోసం అఖండ 2 తాండవం మొదలుపెట్టిన దర్శకుడు బోయపాటి శీను మహాకుంభమేళాకు వెళ్లి కోట్లాది మధ్య జనసందోహం మధ్య షూటింగ్ చేయడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ప్రయాగరాజ్ లో జరుగుతున్న ఈ అద్భుత ఉత్సవానికి సగటున రోజు యాభై లక్షలకు పైనే భక్తులు హాజరవుతున్నారు. అఘోరాల విన్యాసాలు, సన్యాసుల సమూహాలు, దేవతా మూర్తుల ఊరేగింపులు, భక్తుల ఆనంద పారవశ్యాలు చూసేందుకు రెండు కళ్ళు చాలవు. ఫిబ్రవరి 26 వరకు జరిగే కుంభమేళాకు మొత్తం దేశ జనాభాలో పాతిక శాతానికి పైగా పాల్గొంటారని ఒక అంచనా. అలాంటి చోట చిత్రీకరణ అంటే పెద్ద సవాలే. అయితే బోయపాటి బాలకృష్ణను తీసుకెళ్లి చేయలేదు. ఒక ముఖ్యమైన ఘట్టానికి సంబంధించిన ఫుటేజ్ తీసుకోవడంతో పాటు కొన్ని సన్నివేశాలు షూట్ చేశారని తెలిసింది. మళ్ళీ ఇంకోసారి వెళ్లే అవకాశం ఉంది. అఖండ 2 కథ మొత్తం పెద్ద బాలయ్య చుట్టే తిరగనుంది. లోక వినాశనానికి పూనుకున్న దుష్టశక్తులను అంతమొందించేందుకు అపారమైన దివ్య శక్తులను ప్రోగు చేసుకునే క్రమంలో చాలా కీలకమైన ఎపిసోడ్ ఈ బ్యాక్ డ్రాప్ లో ఉంటుందట. తెరమీద చూస్తే రోమాలు నిక్కబొడుచుకునే స్థాయిలో దీని తాలూకు సీన్లు ఉంటాయని తెలిసింది. సెప్టెంబర్ లో విడుదల ఫిక్స్ చేసుకున్న అఖండ 2 ఎలాంటి అవాంతరాలు లేకుండా అనుకున్న టైంకి రిలీజ్ చేసేలా బోయపాటి శీను పక్కా ప్లానింగ్ తో ఉన్నారు. డాకు మహారాజ్ రిలీజైపోయింది కాబట్టి బాలకృష్ణ పూర్తి డేట్లు దీనికే కేటాయించబోతున్నారు. సింహా, లెజెండ్, అఖండలతో ఒకదాన్ని మించి మరొకటి ఘనవిజయాలు అందుకున్న హీరో దర్శకుడి కాంబోగా ఈ ప్యాన్ ఇండియా మూవీ మీద మాములు అంచనాలు లేవు. తమన్ అయిదోసారి బాలయ్యకు ఛార్ట్ బస్టర్ బీజీఎమ్, పాటలు ఇచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ప్రగ్య జైస్వాల్ తో పాటు మొదటి భాగం తారాగణం ఇందులో భాగం కానుంది.

# నెవర్ బిఫోర్ రికార్డుల సంక్రాంతి

**తొలిఅడుగు,** సంక్రాంతికి ప్రతిసారీ మూడు నాలుగు సినిమాలు రిలీజ్ కావడం మామూలే. కానీ వాటిలో ఒకటి రెండు మంచి టాక్ తెచ్చుకుని దూసుకెళ్తాయి. మిగతావి బోల్తా కొడుతుంటాయి. సంక్రాంతికి 100 పర్సంట్ సక్సెస్ రేట్ చాలా అరుదుగా కనిపిస్తుంటుంది. 2017లో ఆ అరుదైన దృశ్యమే చూశాం. ఖైదీ నంబర్ 150, గౌతమీపుత్ర శాతకర్ణి, శతమానం భవతి చిత్రాలు మూడూ పాజిటివ్ టాక్ తెచ్చుకుని మంచి వసూళ్లు సాధించాయి. దానికి ముందు, తర్వాత ఎప్పుడూ సంక్రాంతికి 100 పర్సంట్ సక్సెస్ చూడలేదు. ఐతే ఈ ఏడాది రిలీజైన మూడు సినిమాల్లో ఏదీ పూర్తి నెగెటివ్ టాక్ తెచ్చుకోకపోవడం విశేషం. మూడు చిత్రాలకూ ఓపెనింగ్స్‌కు ఢోకా లేదు. సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ దిశగా దూసుకెళ్తుండగా.. 'డాకు మహారాజ్' సూపర్ హిట్ దిశగా అడుగులు వేస్తోంది. యావరేజ్ టాక్‌తో మొదలైన 'గేమ్ చేంజర్' పడుతూ లేస్తూ సాగుతోంది. ఆ చిత్రానికి నష్టాలు తప్పవు కానీ.. ఫ్లాప్ అనే పరిస్థితి అయితే లేనట్లే కనిపిస్తోంది. ఇప్పటిదాకా సంక్రాంతికి ఎన్నడూ జరగని ఓ ఘనత ఈసారి సాధ్యమవుతుండడం విశేషం. తెలుగు నుంచి రిలీజైన మూడు చిత్రాలూ వంద కోట్ల గ్రాస్ కలెక్షన్ల క్లబ్బులోకి అడుగు పెడుతున్నాయి. 'గేమ్ చేంజర్' తొలి రోజే ఈ మార్కుకు చేరువగా వెళ్లింది. ప్రస్తుతం కలెక్షన్లు రూ.200 కోట్ల మార్కుకు చేరువగా ఉన్నాయి. 'డాకు మహారాజ్' విడుదలైన నాలుగో రోజు వంద కోట్ల క్లబ్బులోకి అడుగు పెట్టింది. 'సంక్రాంతికి వస్తున్నాం' తొలి రోజే రూ.45 కోట్లు కొల్లగొట్టింది. రెండో రోజుకు వసూళ్లు రూ.80 కోట్లకు చేరుకున్నాయి. ఈ రోజు ఈ చిత్రం వంద కోట్ల క్లబ్బులోకి అడుగు పెట్టడం లాంఛనమే. దేని టాక్ ఎలా ఉంది, అంతిమంగా ఎలాంటి ఫలితాన్ని అందుకోబోతున్నాయి అన్నది పక్కన పెడితే.. తెలుగులో ఈ పండక్కి రిలీజైన ప్రతి సినిమా వంద కోట్ల క్లబ్బులోకి అడుగు పెట్టడం టాలీవుడ్ బాక్సాఫీస్ స్టామినాను ప్రపంచానికి చాటి చెప్పేదే. మొత్తంగా ఈ సంక్రాంతికి టాలీవుడ్ బాక్సాఫీస్ రూ.500 కోట్లకు పైగా బిజినెస్ చేసేలా కనిపిస్తుండడం




# ఇంతకన్నా ఏం కావాలయ్యా

**తొలిఅడుగు,** సినిమాల్లో నటించడం ద్వారా డబ్బు సంపాదించవచ్చేమో కానీ నటీనటులు అంతకన్నా ఎక్కువగా కోరుకునేది పేరు ప్రతిష్టలు, అభిమానుల ప్రేమ. ఇవి ఇచ్చే ఆనందం ఇంకేవి అందివ్వలేవు. ఈ రోజు బ్రహ్మ ఆనందం టీజర్ రిలీజ్ వేడుకలో కమెడియన్ వెన్నెల కిషోర్ కు గొప్ప ప్రశంస దక్కింది. వెయ్యికి పైగా సినిమాల్లో నటించి లెజెండరీ హాస్య నటుడిగా, ఇప్పటితరం మీమ్స్ దేవుడిగా కొలవబడుతున్న బ్రహ్మానందం గారు నా లెగసీని కొనసాగించే వాళ్లలో వెన్నెల కిషోర్ ఉన్నాడని సభా సాక్షిగా చెప్పడం కన్నా ఆనందం ఏముంటుంది. ఇంత ఓపెన్ గా బ్రహ్మి పొడిగారంటే మాములు విషయం కాదు. కొన్నేళ్లుగా దాదాపు ప్రతి నోటెడ్ సినిమాలో పాత్రలు దక్కించుకుంటున్న వెన్నెల కిషోర్ బ్రహ్మ ఆనందంలో బ్రహ్మానందంతో పాటు వాళ్ళబ్బాయి గౌతమ్ తో కలిసి స్క్రీన్ పంచుకున్నాడు. టీజర్ కాన్సెప్ట్ ఫన్నీగా ఆసక్తికరంగా ఉంది. ఇందులో భాగంగానే పైన చెప్పిన ప్రశంసల జల్లు కురిసింది. ఇటీవలే హీరోగా కూడా మారిన వెన్నెల కిషోర్ ఆ మధ్య చారి 111 అనే స్పై డ్రామా చేశాడు. ఆడలేదు కానీ థియేటర్ దాకా వెళ్లిందంటే తన ఇమేజ్ పుణ్యమే. గత నెల శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ లో తనది మెయిన్ క్యారెక్టర్ కాకపోయినా నిర్మాతలు కిషోర్ బ్రాండ్ మీద పోస్టర్లు వేసి మార్కెటింగ్ చేసుకున్నారు. అగ్ర హీరోల నుంచి చిన్న దర్శకుల దాకా అందరికీ మంచి ఛాయస్ అవుతున్న వెన్నెల కిషోర్ నిజంగానే బ్రహ్మానందం లెగసిని కంటిన్యూ చేయడానికి బోలెడు కెరీర్ చేతిలో ఉంది. ఇంతకు ముందులా ఇప్పటి రచయితలు సెపరేట్ గా కామెడీ ట్రాక్స్ రాయడం లేదు. హీరో హీరోయిన్లతోనే పాటు పక్కనున్న ఫ్రెండ్స్ తో పని కానిస్తున్నారు. అయినా కూడా వెన్నెల కిషోర్ కు అవకాశాలు దక్కుతున్నాయంటే తన టైమింగే కారణం. అన్నట్టు గతంలో వెన్నెల కిషోర్ డైరెక్ట్ చేసిన సినిమాలో బ్రహ్మానందం కూడా ఉన్నారు. దాని ప్రస్తావనే వద్దని కిషోర్ సైగల ద్వారా బ్రతిమాలుకోవడం సభలో కొసమెరుపు.



# సైఫ్ అలీఖాన్‌పై దాడి.. తెలిసిన వ్యక్తే..?



**తొలిఅడుగు,** బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడికి ఒక్కరే కారణమని, అతను ముందు నుంచి ప్లాన్ చేసుకుంటున్న వ్యక్తి కావచ్చని, ఎవరో తెలిసిన వ్యక్తి కావచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.దాడి చేసిన వ్యక్తి ఎవ్వరికీ చిక్కకుండా జారుకున్నాడు అంటే అతనికి ముందు నుంచే సైఫ్ ఇంటి గురించి తెలిసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఇక డైరెక్ట్ గా సైఫ్ కుమారుడు తైమూర్ రూమ్ వద్దకి ఎందుకు వెళ్లారు అనేది మరో ప్రశ్న?. అప్పుడే ఆగంతకుడిని అడ్డుకున్న సైఫ్‌తో జరిగిన పెనుగులాట సమయంలో ఈ దాడి చోటుచేసుకుంది. దాడి అనంతరం అంత ఈజీగా దుండగుడు ఎలా పారిపోతాడు అనేది మరొక మిస్టరీగా మారింది. వేలాది కోట్ల ఆస్తిపరుడైన సైఫ్ కు సెక్యూరిటీ కూడా బలంగానే ఉంటుంది. ఇక అలాంటిది అంత తేలిగ్గా అతను ఎలా బయటపడ్డాడు అనేది అందరిలో మెదులుతున్న ప్రశ్న. ఇక సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించిన పోలీసులు, తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో దుండగుడు కత్తితో దాడి చేశాడని నిర్ధారించారు. అయితే, దాడికి ముందు ఎవరు సొసైటీకి వచ్చిన రికార్డులు లేవు, దాంతో దుండగుడు అప్పటికే సొసైటీ లోపలే ఉన్నాడన్న అనుమానం ఉద్భవించింది. గార్డులు ఎవరినీ అనుమానాస్పదంగా చూడలేదని చెప్పడం ఈ అనుమానాలను మరింత పెంచింది. ప్రస్తుతం సైఫ్ సిబ్బందిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. సైఫ్ కుటుంబం విషయానికి వస్తే, ఘటన సమయంలో ఆయన భార్య కరీనా కపూర్, కుమారుడు తైమూర్ ఇద్దరూ ఇంట్లోనే ఉన్నారని ధృవీకరించారు. సైఫ్ మెడ, వెన్నుపక్కన తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే శస్త్రచికిత్స ఒకటి పూర్తి కాగా, ఆయన త్వరగా కోలుకోవాలని అభిమానులు ప్రార్థిస్తున్నారు. సైఫ్ అలీఖాన్, బాలీవుడ్‌లో ప్రముఖ నటుడిగా మాత్రమే కాకుండా, తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితుడే. ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్'లో రావణాసురుడిగా, ఎన్టీఆర్ నటించిన 'దేవర'లో భైరవ పాత్రల్లో నటించారు. ఇప్పటికే ఘటనపై ఎన్టీఆర్, చిరంజీవి కూడా స్పందించారు.

# ధృవ్ షోరే, యశ్ రాథోడ్ సెంచరీలు



తొలిఅడుగు,: విజయ్ హజారే వన్డే టోర్నమెంట్ ఫైనల్లోకి విదర్భ జట్టు దూసుకెళ్లింది. కోటాంబి స్టేడియంలో గురువారం జరిగిన రెండో సెమీఫైనల్లో విదర్భ జట్టు 69పరుగుల తేడాతో మహారాష్ట్రను చిత్తుచేసింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన విదర్భ జట్టు 50ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 380పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఓపెనర్లు ధృవ్ షోరే(114), యశ్ రాథోడ్(116) సెంచరీలతో కదం తొక్కారు. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మహారాష్ట్ర జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 7వికెట్లు కోల్పోయి 311పరుగులే చేయగల్గింది. కులకర్ణి(90), అంకిత్(50) అర్ధసెంచరీలతో రాణించగా.. నికిల్ నాయక్(49) బ్యాటింగ్‌లో రాణించాడు. విదర్భ బౌలర్లు నీల్‌కండే, నచికేట్ మూడేసి వికెట్లతో రాణించారు. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన విదర్భ ఓపెనర్లు షోరే, రాథోడ్ సెంచరీలతో కదం తొక్కారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 224పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత కెప్టెన్ కరణ్ నాయర్(88నాటౌట్‌బీ 44బంతుల్లో 9ఫోర్లు, 5సిక్సర్లు), జితేశ్ శర్మ(51బీ 33బంతుల్లో 3ఫోర్లు, 3సిక్సర్లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. దీంతో ఆ జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. మహారాష్ట్ర బౌలర్లలో ముఖేశ్ చౌదరికి రెండు, బఛావ్‌కు ఒక వికెట్ దక్కాయి. బుధవారం జరిగిన తొలి సెమీస్‌లో కర్ణాటక జట్టు 5వికెట్ల తేడాతో హర్యానాను ఓడించి ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. శనివారం జరిగే టైటిల్ పోరులో కర్ణాటకతో విదర్భ జట్టు తలపడనుంది.

# టీమిండియాకు కొత్త బ్యాటింగ్ కోచ్



తొలిఅడుగు, : బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో భారత్ జట్టు ఘోర పరాజయం మూటగట్టుకుంది. ఈ సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించిన భారత జట్టు.. చివరి 4 మ్యాచ్‌ల్లో నిరాశపరిచింది. దీంతో ఆస్ట్రేలియా గడ్డపై టీమిండియా 3-1 తేడాతో ఓడిపోయింది. టీమ్ ఇండియా పేలవ ప్రదర్శన తర్వాత బీసీసీఐ కోచింగ్ విభాగంలో మార్పులు చేసింది. జట్టులోకి కొత్త బ్యాటింగ్ కోచ్ వచ్చాడు. ఆస్ట్రేలియాలో ఘోర పరాజయానికి ముందు స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు 3-0తో అవమానకరమైన ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. నిరంతర పేలవ ప్రదర్శన కారణంగా టీమ్ ఇండియాలో పెద్ద మార్పు వచ్చింది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. దేశీయ క్రికెట్‌లో ఎక్కువ పరుగులు చేసిన మాజీ ఆటగాడు సితాన్షు కోటక్‌ను భారత జట్టుకు కొత్త బ్యాటింగ్ కోచ్‌గా నియమించారు. బీసీసీఐ కొత్త బ్యాటింగ్ కోచ్‌గా సితాన్షు కోటక్‌ని నియమించినట్లు కొత్త నివేదిక వెల్లడించింది. సితాన్షు ఇండియా ఎ జట్టుకు ప్రధాన కోచ్‌గా కూడా ఉన్నారు. అతను చాలా సందర్భాలలో భారత సీనియర్ జట్టు కోచింగ్‌ను నిర్వహించాడు. 2023 సంవత్సరంలో జస్ప్రీత్ బుమ్రా నాయకత్వంలో భారత్ ఐర్లాండ్‌లో పర్యటించింది. అక్కడ 3 మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడింది. ఈ పర్యటనలో భారత జట్టుకు సితాన్షు కోటక్ ప్రధాన కోచ్‌గా వ్యవహరించాడు. 52 ఏళ్ల కోటక్ దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే ఈ ఆటగాడికి భారత్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం రాలేదు. అతను తన కెరీర్‌లో 130 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 41.76 సగటుతో 8061 పరుగులు చేశాడు. అతను 89 లిస్ట్ ఎ మ్యాచ్‌ల్లో 3083 పరుగులు చేశాడు. ఇది కాకుండా ఈ మాజీ ఆటగాడు 9 టి-20 మ్యాచ్‌లలో 133 పరుగులు చేశాడు.

# ఐర్లాండ్ మహిళా జట్టుకు మ్యాచ్ ఫీజులో కోత



తొలిఅడుగు,: భారత మహిళలతో జరిగిన వన్డే సిరీస్‌ను కోల్పోయిన ఐర్లాండ్ మహిళలకు మరో ఎదురుదెబ్బ తగిలింది. రాజ్‌కోట్ వేదికగా బుధవారం జరిగిన మూడో, చివరి వన్డేలో స్లో-ఓవర్ రేట్‌కు గాను 10 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధిస్తున్నట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజాగా వెల్లడించింది. నిర్ణీత సమయం కంటే రెండు ఓవర్లు ఆలస్యంగా వేసినట్లు ఐసిసి గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఐసిసి ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీలు జిఎస్ లక్ష్మి ఈ విషయాన్ని ఐసిసికి విన్నవించగా.. ఐసిసి తాజా ప్రకటనలో ఆర్టికల్ 2.22 ప్రకారం ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10శాతం కోత విధిస్తున్నట్లు తెలిపింది. ఒక్కో ఓవర్‌కు 5శాతం చొప్పున మొత్తం 2ఓవర్లకు 10శాతం ఫీజులో కోత విధించినట్లు పేర్కొంది. ఈ విషయాన్ని ఐర్లాండ్ కెప్టెన్ గాబీ లూయిస్‌కు తెలియజేయగా ఆమె అందుకు అంగీకారం తెలిపినట్లు ఐసిసి తెలిపింది. మూడో వన్డేకు ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా కిమ్ కాటన్, అక్షర్ టోట్రే, మూడో అంపైర్‌గా వీరేంద్ర శర్మ, నాల్గో అంపైర్‌గా బృందా రాఠీఛార్జి వ్యవహరించారు.

# టీమిండియా ఆటగాళ్లకు బీసీసీఐ 10 కఠిన నిబంధనలు!

తొలిఅడుగు, : ఇటీవల టీమిండియా పేలవ ప్రదర్శనను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ 10 కఠిన నిబంధనలను అమలు చేయాలని నిర్ణయించింది. జాతీయ జట్టు, సెంట్రల్ కాంట్రాక్ట్ పొందడానికి ప్రతి ఆటగాడు దేశవాళీ క్రికెట్‌లో ఆడడాన్ని భారత క్రికెట్ బోర్డు తప్పనిసరి చేసింది. దీంతో ఆటగాళ్లంతా ఇప్పుడు తమ కుటుంబాలను వదిలి జట్టుతో కలిసి ప్రయాణించాల్సి ఉంది. ఒక ఆటగాడు తన కుటుంబంతో కలిసి ప్రయాణించాలనుకుంటే అతను ముందుగా ప్రధాన కోచ్, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ నుండి అనుమతి తీసుకోవాలి. ఇప్పుడు బీసీసీఐ విదేశీ పర్యటనలు లేదా సిరీస్‌ల సమయంలో ఆటగాళ్ల వ్యక్తిగత యాడ్ షూట్‌లను కూడా నిషేధించింది. టైమ్స్ ఆఫ్ ఇండియా వార్తల ప్రకారం.. భారత జట్టులో స్థానం సంపాదించడానికి దీజజ× దేశవాళీ క్రికెట్‌లో ఆడడాన్ని తప్పనిసరి చేసింది. సెంట్రల్ కాంట్రాక్ట్, జాతీయ జట్టులో చోటు దక్కించుకోవాలంటే ఆటగాడు దేశవాళీ క్రికెట్‌లో నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం అంతర్జాతీయ క్రికెట్ ఆడే ఆటగాళ్లకు కూడా వర్తిస్తుంది. జట్టుకు దూరంగా ఉంటే ఆ ఆటగాళ్లు కూడా దేశవాళీ క్రికెట్ పోరులోకి ప్రవేశించవలసి ఉంటుంది. భారత జట్టులోని ప్రతి ఆటగాడు ఇప్పుడు విదేశీ పర్యటనల్లో జట్టుతో కలిసి ప్రయాణించాల్సి ఉంటుంది. అంటే ఆటగాళ్లు తమ కుటుంబాలతో వెళ్లకుండా బీసీసీఐ పూర్తిగా నిషేధించింది. జట్టులోని సీనియర్ ఆటగాళ్లు ఇటీవల తమ కుటుంబ సభ్యులతో కలిసి విదేశీ పర్యటనకు వెళ్లారు. అయితే జట్టులో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించడానికి భారత క్రికెట్ బోర్డు ఇప్పుడు ఈ సంప్రదాయాన్ని పూర్తిగా రద్దు చేసింది. ఇకపై ఏ టూర్ లేదా సిరీస్ మధ్యలో వ్యక్తిగత యాడ్ షూట్‌లలో ఆటగాళ్లెవరూ పాల్గొనరని బీసీసీఐ స్పష్టం చేసింది. ఆటగాళ్లను దృష్టి మరల్చకుండా, పూర్తిగా క్రికెట్‌పై దృష్టి పెట్టడానికి భారత క్రికెట్ బోర్డు ఈ ముఖ్యమైన చర్య తీసుకుంది. ఇప్పుడు ఏ ఆటగాడు ప్రాక్టీస్ సెషన్‌ను విడిచిపెట్టి హెూటల్‌కు తిరిగి వెళ్లలేరు. కొత్త నిబంధన ప్రకారం.. ప్రతి ఆటగాడు ప్రాక్టీస్ సెషన్ ముగిసే వరకు గ్రౌండ్‌లోనే ఉండాలి. ఆటగాళ్లందరూ కలిసి వేదిక నుండి బయలుదేరాలి.